## సిఐటియులో చేరిన అంగన్వాడీలు




# PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 226 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 13 ఆగస్టు 2025




## తెలంగాణకు భారీ వర్ష సూచనతో
# అప్రమత్తం



**హైదరాబాద్,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మిగతా2లో...

## బీహార్ ఓటర్ల జాబితా
# సవరణ

- విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు
- వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం
- ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమం లోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన మిగతా2లో...

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్
# ప్రాజక్టుల ఏర్పాటు

**ఎపి,ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం**

**రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం**



**న్యూఢిల్లీ,12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది.దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు-చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మిగతా2లో...




## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు మిగతా2లో...

## నిరాధార ఆరోపణలతో
# ప్రతిష్టకు భంగం

**బండి సంజయ్‌కు కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ**




**హైదరాబాద్,12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ మిగతా2లో...



## పులివెందులలో ముగిసిన పోలింగ్

**ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా పోలీసుల చర్యలు**

**పులివెందుల,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్నవారిని ఓటు- హక్కు మిగతా2లో...

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్
# కేసుల పరిష్కారం

**ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు**


**ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్**



**న్యూఢిల్లీ,12 (పిసిడబ్ల్యూ న్యూస్):** నెలాఖరు లోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబం ధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా మిగతా2లో...

## గోషామహల్ స్టేడియంలో
# ఉస్మానియా ఆస్పత్రి

**• ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్ • ప్రభుత్వానికి కోర్టు నోటీసులు**





**హైదరాబాద్,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోషా మహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయిం చారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషా మహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మిగతా2లో...




## బంగాళాఖాతంలో
# ఉపరితల ఆవర్తనం

**- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన**

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు
# గేట్లు ఎత్తివేత



**నాగర్‌కర్నూల్,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద కొనసాగుతుంది. దీంతో సోమవారం నాలుగు గేట్లు పది అడుగుల మేర ఎత్తి నాగార్జున సాగర్ వైపుకు ఒక లక్ష 8 వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 65 వేల క్యూసెక్కుల నీటిని మిగతా2లో...

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి
# లంచం తీసుకుంటుండగా పట్టివేత



**వికారాబాద్,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా మిగతా2లో...

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

## పులివెందులలో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకునేందుకు అధికారులు అనుమతించారు. రెండు చోట్లా 11 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తెదేపా, వైకాపా మధ్యే జరిగింది. పులివెందులలో తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి (తెదేపా), ఇరగం రెడ్డి (వైకాపా) తలపడ్డారు. పులివెందులలో 15, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదిలావుంటే పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందులలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు. వైకాపా పాలనలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవన్నారు. పులివెందుల,ఒంటిమిట్టలో11 నామినేషన్లువచ్చాయని, వైకాపాకి 11 లక్కీ నంబర్ అని వ్యాఖ్యానించారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

● తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**విశాఖపట్టణం,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. బుధవారం నాటికి ఇది అల్ప పీడనంగా బలపడే అవకాశం ఉంది. ఆరు రోజులపాటు– ఏపీకి విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.. నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. రేపు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లా రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి 40–50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వెల్లడించింది.మరోవైపు అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత 5–6 రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వానలతో దాదాపుగా అన్ని జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వరదలకు చెరువులు, జలాశయాలు నిండిపోయాయి. మరోవైపు రహదారులపై వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వర్షాలకు హైదరాబాద్ నగర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రయాణికులు గంటల పాటు– ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగర వాసులకు ఓ సూచన చేశారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా ఎలాన్ చూసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ఎలాన్ చేసుకోవాలని ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరిం చాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నా యని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

వదులుతుండగా మొత్తం 1 లక్ష 78 వేల క్యూసెక్కులు నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. ఎగువ జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 99 వేల క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 52 వేల క్యూసెక్కులు, హంద్రీ నది ద్వారా 5 వేల 640 క్యూసెక్కుల చొప్పున శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి చేరుతుంది. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నారాయణ పూర్ నుంచి 1 లక్ష 5 వేల క్యూసెక్కులు చేరుతుండగా జూరాల పది గేట్లను ఎత్తి శ్రీశైలం వైపుకు 68 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 36 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల బ్యారేజికి 60 వేల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 13 గేట్లను ఒక మీటర్ చొప్పున ఎత్తి శ్రీశైలం వైపుకు వదులుతున్నారు. వరద మరో వారం రోజుల పాటు ఇదే మోతాదులో వచ్చే అవకాశాలు ఉన్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

(మొదటి పేజీ తరువాయి)

పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు–తో పాటు– ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు– సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ–సులో కేటీ–ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ–సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ–సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు– ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చుని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్లు– పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు–, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు– ప్రకటించడం వంటి తప్పిదాలని సరిదిద్ద వచ్చున్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ పక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

# మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ– సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు– చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

(మొదటి పేజీ తరువాయి)

రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు– చేసినట్లు– అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**కామారెడ్డి,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి. కవల సోదరుల మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

## సింగూర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ వరద

**పుల్కల్: ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టుకు వరద వచ్చి చేరుతోంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ఫ్లో 5170 క్యూసెక్కులు వచ్చి చేరగా, సాయంత్రానికి వరద భారీగా కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తి సామర్థం 29.917 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 21.997 టీఎం సీల నీరు నిల్వ ఉంది. అందులో సింగూరు ఎడమ కాల్వ ద్వారా 60 క్యూసెక్కులు, తాలెల్మ ఎత్తిపోతల పథకానికి 33 క్యూసెక్కులు, హెచ్ఎండబ్ల్యూఎస్కు 80 క్యూసె క్కులు, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, 390 క్యూసె క్కులు ఆవిరైపోతున్నదని పాజెక్టు డిఈ నాగరాజు తెలిపారు. దిగువకు వెళ్తున్న వరద 633 ఉంటుందని దిగువ ప్రాంతాన మత్స్యకారులు గాని పశు కాపరులు కానీ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలి

**● ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న రాహుల్‌కు ప్రజా సంఘాల మద్దతు ● రాజ్యాంగ శక్తుల ఐక్యతతోనే ప్రజాస్వామ్య రక్షణ**

**● హనుమకొండ అమరవీరుల స్థూపం వద్ద విద్యార్థి, ప్రజా సంఘాల ధర్నా**




**హనుమకొండ,ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాస్వామ్యంలో ఎన్నికలు లేకమని, ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించే ఓట్లను తారుమారు చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద టిఎస్ఎఫ్, పిఎస్ఎఫ్, విసికె ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ధర్నాలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కన్నం సునీల్, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూనూరు రంజిత్ గౌడ్ తదితర సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన సార్వత్రిక ఎన్నికలను ఇవిఎం ల ద్వారా నాశనం చేయడంతో పాటు దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ పద్ధతిలో గెలిచి రాజ్యమేలుతున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల కుంభకోణాన్ని కళ్ళకు కట్టినట్లు బట్టబయలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి దేశంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న శక్తులన్నీ ఐక్యం కావాలని, ఇవిఎం లు రద్దయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. గత 20 సంవత్సరాల నుండి బ్యాంసెఫ్ లాంటి సంస్థలు ఇవిఎం ల రద్దు కోసం పోరాటం చేస్తున్న దొడ్డి దారిన అధికారంలోకి రావడానికి అలవాటుపడిన పాలకవర్గాలు ఇవిఎం లను వీడడం లేదని అన్నారు. దేశంలో బలమైన ప్రతిపక్ష స్థానంలోనున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేడు ఐవిఎం లను రద్దు చేసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని పోరాడడం మంచి పరిణామమని అన్నారు. ఇవిఎం రద్దుతో పాటు దొంగ ఓట్లను తొలగించడం కోసం జరిగే పోరాటంలో రాజ్యాంగ శక్తులు రాహుల్ కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దొంగ ఓట్ల కుట్ర, రాజ్యాంగ రక్షణ, ఇవిఎం ల రద్దుకై గ్రామ గ్రామాన జరిగే చైతన్య పోరాటంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ముందు వరుసలో ఉందని తెలిపారు. దొంగ ఓట్ల కుట్రలో భాగమైన అధికారులను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆశీర్వాదం, గునిగంటి శ్రీనివాస్, దయాల సుధాకర్, ఇజ్జగిరి సురేష్, జన్ను పద్మ, ఆరేపల్లి త్రివేణి, అడ్లూరి పద్మ, శామంతుల శ్రీనివాస్, ఎగ్గడి సుందర్ రామ్ వివిధ సంఘాల నాయకులు కన్నాల రవి, రామంచ శ్రీను, నాగారం మనీతేజ, బన్నీ, జరిపోతుల వంశీ కృష్ణ, తోట రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

---

# సిఐటియులో చేరిన అంగన్వాడీలు

**● అంగన్వాడీల సమస్యలపై 18న కలెక్టరేట్ ఎదుట ధర్న ● సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపు**




**పరకాల, ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యయని వారి మీద పని భారాన్ని పెంచుతూ కనీస వేతనాన్ని ఇవ్వకుండా శ్రమను దోపిడీ చేస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగల రమేష్ అన్నారు. మంగళవారం పరకాల లోని గ్రైన్ మార్కెట్ ఆవరణలో అంగన్వాడీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించాలని విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలని ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో నడపడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వరాదని, ఐసిడిఎస్ కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.

**బిఆర్టియు నుండి సిఐటియులో చేరిక**

ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టుకు చెందిన 200 మంది టీచర్స్ మరియు హెల్పర్స్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు యూనియన్లు మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సమక్షంలో చేరారు అంగన్వాడీల సమస్యల పరిష్కారం సిఐటియు ద్వారానే సాధ్యమని వారు అన్నారు ఐసిడిఎస్ పరిరక్షణ కోసం సిఐటియు గత 40 సంవత్సరాలుగా పోరాటం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు కంకణాల ప్రసన్న, జోష్న, అనిత, సునంద, మల్లికాంబ, మాధవి,శశిరేఖ, పూల, రాణి, రజిత,సంధ్య, రాజమ్మ, అనిత, రజిత, లతోపాటు టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

---

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం: డిఆర్డిఎ డిఆర్ డిఓ మేన శ్రీను




**హన్మకొండ ఆగస్టు 12(పిసిడబ్ల్యు న్యూస్):** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, దానికి అనుగుణంగా పని చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను సిబ్బందికి చూచించారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ లోని సమావేశ మందిరంలో హసన్ పర్తి మండల సెర్ప్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ డిఓ మేన శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన మహిళలందరినీ పొదుపు సంఘంలో చేర్పించాలని, వృద్ధులను, కిషోర బాలికలను, దివ్యాంగులను గుర్తించి పొదుపు సంఘాలలో చేర్పించాలని చూచించారు. ప్రభుత్వం దీనిని ఆగష్టు 11 నుండి 30 వరకు ప్రత్యేక డ్రైవ్ గా తీసుకుందని తెలిపారు. దీనికి అనుగుణంగా పనిని పూర్తి చేసి, సభ్యుల వివరాలు ఈ నెల 30 వరకు ఆన్లైన్లో పొందు పర్చాలని సూచించారు.ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాల గురించి వివరించి, వాటిని సద్వినియోగం చేసుకునే విదంగా మహిళలను ప్రోత్సహించాలని చూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ డిఓ బొజ్జ వెంకటేశ్వర్లు, శాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు పిట్టల స్వప్న, ఏపీఎం దాసరి నారాయణ, కమ్యూనిటీ కో..ఆర్డినేటర్లు దుర్గం అనురాధ, అరుణ, సదానందం, మండల సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు, వివోఏ లు పాల్గొన్నారు.



---

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకై చర్యలు

**● టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి**

**హన్మకొండ ఆగస్టు12(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఏ) ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై, మంగళవారం హైదరాబాద్లో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు, సీసీఎల్ఏ తెలంగాణ అసిస్టెంట్ సెక్రెటరీగా ఉన్న వి. లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, ఉద్యోగుల సమస్యల సంబంధించిన అంశాలపై చర్చించారు. అందులో భాగంగా జిపిఓ ఆర్డర్ల గురించి, ప్రొబేషన్ డిక్లరేషన్, సర్వీస్ రెగ్యులరైజేషన్, ఉద్యోగుల నూతన హెల్త్ పాలసీ, తెలంగాణ ఇంక్రిమెంట్ 200 పెంపు, 30 శాతం పిఆర్సి కొరకై, 61యేండ్ల వారసుల ఉద్యోగాలు, అలాగే పూర్వ వి.ఆర్.ఏ ల సమస్యలపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ప్రస్తావించిన అంశాలపై టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు లచ్చిరెడ్డి స్పందిస్తూ, ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటు వస్తున్నామని, ఉద్యోగులు అందరూ ధైర్యంగా ఉండి, మంచిగా పనిచేస్తూ ఇటు రెవిన్యూ శాఖకు, అటు ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. ఇప్పుడు త్వరిత గతిన జిపిఓ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని, తరువాత హెల్త్ పాలసీ విధి విధానాలు, అలాగే 61 సంవత్సరాల వారసుల సమస్యలు, ఇలా అన్ని ఒక్కొక్కటిగా త్వరలోనే పరిష్కరించడం జరుగుతుంది అని హామీ ఇచినట్లు నాయకులు మీడియాకు తెలిపారు. లచ్చిరెడ్డిని కలిసిన వారిలో టిజిఆర్ఎస్ఏ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోమాండ్ల రాజు, రవి, కరుణాకర్, యాదేశ్ తదితరులు ఉన్నారు.



---

# కొత్తూరు ( సీ)లో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం

**● ఐక్యమత్యంగా గ్రామాలు పరిశుభ్రం చేసుకోవాలి...**

**● కొత్తూరు(సి) గ్రామ ప్రత్యేక అధికారి ఇస్లావత్ లచ్చిరాం నాయక్**





**సిరోలు ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం గ్రామాలలో ప్రజలు ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఉండి గ్రామాలను పరిశుభ్రం చేసుకోవాలని సీరోలు మండలం కొత్తూరు సి గ్రామ ప్రత్యేక అధికారి ఇస్లావత్ లచ్చిరాం నాయక్ తెలిపారు. సీరోలు మండలం కొత్తూరు సి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిశెట్టి వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి వీధులన్నీ శుభ్రపరచి చెత్త మొక్కలను తొలగించారు. గ్రామంలో 10 రోజులపాటు స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తామని మలిశెట్టి వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల కృష్ణారెడ్డి చిప్పరపల్లి వెంకన్న రాయబారపు వినయ్ ఎల్లయ్య సుధాకర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**● కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803**



**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 12 (పీసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా (ఇంచార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ,తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# టీజి ఎస్ఆర్టిసి పరకాల డిపోలో అత్యధిక ఇంధన పొదుపు

**● డ్రైవర్లను సత్కరించిన డిపో మేనేజర్**




**పరకాల, ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీజీఎస్ ఆర్టీసీ పరకాల డిపోలో అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లను డిపో మేనేజర్ సత్కరించారు.అత్యధిక పొదుపు చెసిన డ్రైవర్లు. ఎండి. చాంద్ పాషామరియు ఎం. ప్రసాద్‌ను డిపో మేనేజర్ సత్కరించారు.ఈ సందర్భంగా డియం రాంప్రసాద్ మాట్లాడుతు ఇంధన పొదుపు ధ్వారా సంస్థకు ఆర్థిక అభివృద్ధికిమరియు. కాలుష్యం తగ్గించడం జరుగుతుందని. ప్రతి ఒక్కరువిరిని ఆదర్శంగా తీసుకొని ఇందన పొదుపుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ రాజశ్రీ,అసిస్టెంట్ మెనేజర్. కృష్ణకుమారి మరియు సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ మోహిజోద్దిన్ పాల్గొన్నారు.

# మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్




**హన్మకొండ ఆగస్టు 12(పిసిడబ్ల్యు న్యూస్):** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడం తో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యాధునిక పరికరాలతో రూపోందించ బడిన ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగ్గైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబ్కెల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్త మరకలు, వ్రేలి ముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబ్కెల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, రిజినల్ ఎఫ్.ఎస్.ఎల్ జాయింట్ డ్కెరక్టర్ నీరజ, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్పెక్టర్లు రాజ్‌కుమార్, శ్రీధర్, ఆర్.ఐ లు శ్రీధర్, స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ఫింగర్ ప్రింట్ ఎస్.ఐ కిరణ్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి...

● జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి.










**కరీంనగర్,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం ఇందిరా భవన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయనైనది. సత్యప్రసన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా స్థాయి మరియు మండల .గ్రామ బ్లాక్,కమిటీలు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ లోపు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు ,ఉచిత బస్సు, ఉచిత కరెంటు,మరియు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థలలో 50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసనసభలో మరియు పార్లమెంటులో 50శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని కోరారు జిల్లాలో నామినేట్ పదవుల్లో 50% పదవులు మహిళలకు కేటాయించాలని మహిళా కాంగ్రెస్లో కష్టపడ్డ మహిళా నేతలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో గాజుల సుకన్య కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర మహిళా కార్యదర్శి వంగల కళ్యాణి,కరీంనగర్ జిల్లా పట్టణ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,మండల కమిటీలు,బ్లాక్ కమిటీలు పట్టణ కమిటీలు బూత్ కమిటీల మెంబర్స్ మొదలగువారు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కు వినతి



**రామడుగు ఆగస్టు 13(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన సోనియా మంగళవారం హద్దులు నిర్మించుటకై ఎమ్మార్వో రాజేశ్వరికు వినతి పత్రం అందజేశారు. గతంలో ఆమెకు ఇల్లు నిర్మించుకునేందుకు గాను ప్రభుత్వం పట్టా ఇచ్చిందని, దానికి హద్దులు నిర్ణయించలేకపోవడంతో ఇల్లు నిర్మించుకునేందుకు వీలులేదని ఇప్పటికైనా స్పందించి హద్దులు నిర్ణయిస్తే ఇంటి నిర్మాణం చేపడతానని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌నీ మంజూరు చేయాలి

- AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

**చిట్యాల, ఆగస్టు 12(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ తో కలిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోని విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత ఆర్థికంగా లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక మధ్యలో చదువును ఆపి వేస్తున్నారని అన్నారు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయటం వలన చిట్యాల మండలం తో పాటు టేకుమట్ల మొగుల్ల పెల్లి రేగొండ మండలాల విద్యార్థిని విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందనీ అన్నారు..భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గార్లు ప్రత్యేకంగా చొరవ తీసుకొని మంజూరు చేయాలని అన్నారు.



## ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యుల అరెస్టు అప్రజాస్వామికం...

● ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సిగ్గుచేటు. ● ఓట్ల చోరీపై కేంద్ర ఎలక్షన్ కమిషన్ వాస్తవాలను వెల్లడించాలి.. ● జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు...



**జమ్మికుంట,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులపై ఎన్డీఏ సర్కార్ వ్యవహరించిన తీరును జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తప్పుపట్టారు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబాల రాజు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున కర్గే పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ప్రియాంక గాంధీ తో పాటు విపక్ష పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు ఓట్ల గల్లంతుపై కేంద్ర ఎలక్షన్ కమిషన్ వాస్తవాలు చెప్పాలని ప్రజల పక్షాన నిలబడడానికి ర్యాలీ నిర్వహిస్తే పోలీస్ బలగాలతో అడ్డుకోవడం అన్యాయం అన్నారు ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం నిజంగా సిగ్గుచేటన్నారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారత్ లో ఓటే ప్రధాన ఆయుధం అన్నారు అలాంటి ఓటును ధన దాహంతో కేంద్రంతో కుమ్మక్కైన ఎలక్షన్ కమిషన్ కర్ణాటకలోని ఓ పార్లమెంట్ పరిధిలో లక్ష ఓట్లను బీహార్ రాష్ట్రంలో 58 వేల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు అధికారం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ సర్కార్ ఎంతటి దిగజారుడు రాజకీయాలైన చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు కేంద్రం ఒత్తిళ్లకు తలొగ్గి ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదని అంబాల రాజు హితవు పలికారు ఈ ఓట్ల చోరీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటరీ పక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరు సైతం భాగస్వామ్యులు కావాలనుకుంటే 9650003420 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని అంబాల రాజు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేనా రమేష్ కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామిడి సూర్యతేజారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## ఢిల్లీలో జరిగిన డాక్టర్ కలాం స్టార్ట్ అప్ యూత్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్...



**న్యూఢిల్లీ,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన డాక్టర్ కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ 2024లో బిజెపి మైనార్టీ ఫ్రంట్ ద్వారా స్థాపించిన ఈ అవార్డు భారతదేశ మాజీ రాష్ట్రపతి, క్షిపని మనిషి, దర్శనికులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వారసత్వాన్ని గౌరవించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా యువ ఆవిష్కరణలు, వ్యవస్థాపకులను గుర్తించడానికి, ఆశయాలను ప్రేరేపించడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ కలాం కలలు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువత పట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా యువత సాధికారత, వ్యవస్థాపక అభివృద్ధిపై పరివర్తన విధానాలకు అనుగుణంగా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బలమైన భారతదేశ కోసం కలాం స్టార్టప్ ప్రోగ్రాం ఎంతో దోహద పడుతుందన్నారు. అందులో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల నుండి అర్హత కలిగిన ఎంతోమంది పోటీపడ్డారని,వీటిలో ప్రతిభావంతులైన ముస్లిం సమాజంతో సహా మైనార్టీ వర్గాలకు చెందిన 27 మంది యువకులకు కలాం అవార్డు ప్రధానం జరిగిందని ఆయన తెలిపారు. **కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన మైనారిటీ మోర్చా నేతలు.** ఢిల్లీలో జరుగుతున్న కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంకు కరీంనగర్ నుండి దేశ రాజధానికి తరలి వెళ్లిన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, ఉపాధ్యక్షులు బషీరుద్దీన్, కార్యదర్శి బల్బీర్ సింగ్, కేంద్రమంత్రి మండి సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## వారంలోగా దళితుల భూసమస్య పరిష్కరించాలి...

● అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం.





**తిమ్మాపూర్,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల పరిధిలోని జూగుండ్ల-గోపాలపూర్ గ్రామాల్లో నెలకొన్న భూసమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆ గ్రామాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్, జిల్లా సర్వే,భూరికార్డులశాఖ సహాయ సంచాలకునితో కలిసి సందర్శించి సమస్యాత్మకమైన 8 ఎకరాల స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గోపాలపూర్ గ్రామంలో ఒక రైతుకు, దళితులకు మధ్య భూవివాదం చాలా ఏళ్లుగా కొనసాగుతున్నదని,178 సర్వే నెంబర్ లో దళితులకు చెందిన 8 ఎకరాల భూమి రికార్డుల్లో తప్ప మోఖాపై లేదని, ఆ భూములు ఆక్రమణలకు గురైనదని దళితులు ఆందోళన చెందుతున్నారన్నారు. దళితుల భూమి విషయంలో ఇరు గ్రామాల్లో రగులుతున్న భూ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే జిల్లా అధికార యంత్రాంగాన్ని ఇక్కడకు తీసుకు వచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఆ 8 ఎకరాల కొలతలు,హద్దులు తేల్చాలని, ఇందుకోసం సత్వరమే భూ సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చాలా కాలంగా నలుగుతున్న భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం తహసీల్దార్ జె.నరేందర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, రెడ్డిగాని రాజు, ఉప్పులేటి రాజు, ఉప్పులేటి సతీష్, బాలయ్య, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి...



● సమీక్ష సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం...

**తిమ్మాపూర్,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనుల పురోగతిపై నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు,హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు, ఇళ్ల నిర్మాణాల ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టి వారి ఇళ్లను రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలన్నారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు తగు సూచనలు చేయాలన్నారు. బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు వీవీ వరలక్ష్మి(మానకొండూర్), జి.కృష్ణప్రసాద్ (శంకరపట్నం), వి.సురేందర్ (తిమ్మాపూర్), డి.శ్రీనివాస్ (గన్నేరువరం), కె.ప్రవీణ్ ( బెజ్జంకి), వై.శశికళ( ఇల్లంతకుంట)తోపాటు ఆయా మండలాల హౌసింగ్ ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలి

● 2021లో కనీస వేతనాలు పెంచుతూ జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలి. ● వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులను పరిగణంలోకి తీసుకోవాలి. ● కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలి. ● సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్. ● సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా. ● జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సిఐటియు నాయకులు.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ, జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనాల సలహామండలి సిఫార్సులు అమలు చేయాలని, 2021లో జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలని, వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులు పరిగణంలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు పెంచుతూ జీవోలు జారీ చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకి సిఐటియు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాష్ట్రమేర్పడిన పదేండ్లలో నాలుగు కనీస వేతనాల సలహా మండళ్లు చేసిన సిఫార్సులను బుట్ట దాఖలు చేశారని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కనీస వేతనాలను పెంచడంలో నిర్లక్ష్యం చేశారని అన్నారు. 2021లో కనీస వేతనాల సలహా మండలి సూచనల మేరకు ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిందని కానీ యాజమాన్యాల ఒత్తిడితో గెజిట్ చేయకుండా పెండింగ్లో పెట్టిందని అన్నారు. షెడ్యూల్ పరిశ్రమల కార్మికులు కనీస వేతనాల ఐదు జీవోలను గెజిట్ చేయకపోవడం వల్ల పెద్ద ఎత్తున కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.. ప్రభుత్వం కార్మికులను శ్రమదోపిడి గురిచేస్తు పారిశ్రామిక వేతలకు వత్తాసు పలుకుతుందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విడనాడాలని అన్నారు. కనీస వేతనాలు పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులు పరిగణంలోకి తీసుకోవాలని అన్నారు. కనీస వేతనాలు సలహా మండలి సూచనలను తీసుకొని 73 రకాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికుల పోరాటాలు తప్పవని హెచ్చరించారు. హక్కుల సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. సిఐటియు సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ సిఐటియు నాయకులు రమేష్ శంకర్ లింగం మహేష్ నరేష్ మైపాల్ లక్ష్మణ్ ప్రవీణ్ ఎల్లయ్య సునీత నర్సమ్మ కార్మికులు తదితరు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ నర్సంపేట వారిచే నోట్ బుక్స్ స్టేషనరీ పంపిణీ





**ఖానాపురం,ఆగష్టు 12, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని , నాజీ తండా ఎంపీపీఎస్ పాఠశాల యందు రోటరీ క్లబ్ వారిచే 10 వేల రూపాయల విలువగల నోట్ బుక్స్ స్టేషనరి ఐటమ్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంనికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జె, జెతూరామ్ నాయక్ అధ్యక్షతన మా పాఠశాలకు స్టేషనరీ అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నర్సంపేట అధ్యక్షులు శ్రీ బాదం రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ విద్యార్థులకు స్టేషన్ అందించడం చాలా ఆనందంగా ఉందని మంచిగా చదివి బావి భారత పౌరులుగా ఎదగాలని తెలియజేశారు. నాజీ తండా ఎంపీపీఎస్ పాఠశాలకు గుడిపూరి పవన్ కుమార్ ఉపాధ్యాయులు చొరవతో రోటరీ క్లబ్ ద్వారా ఇప్పించినందుకు ఉపాధ్యాయులు విద్యార్థులు, పవన్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ శ్రీరామ్ కిరణ్, సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు ఇరుకు కోటేశ్వరరావు, యుగేందర్ రావు,పాఠశాల ఉపాధ్యాయులు, సూరయ్య,వీరన్న, మరియు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

# సీతారాం ఏచూరి స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం.

భవిష్యత్ తరానికి సీతారాం ఏచూరి ఆదర్శం.

సీతారాం ఏచూరి 73వ జయంతి లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ, మాణిక్యం.

అమెరికా దుర్మార్గాన్ని ఎండగట్టాలి.

పాలస్తీనాకు అండగా నిలబడాలి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీతారాం ఏచూరి స్ఫూర్తితో జిల్లాలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని దేశానికి సీతారాం ఏచూరి ఆదర్శమని సీతారాం ఏచూరి 73 వ జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసిననివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మాణిక్యం మాట్లాడుతూ ప్రస్తుతం అక్కడి ప్రజలకు మంచినీరు, ఔషధాలు, ఆహారం వంటి నిత్యావసర వస్తువులు కూడా అందకుండా ఇశ్రాయేల్ బ్లాక్ చేయడాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. బతకడానికి అవసరమైన వాటిని వారికి అందకుండా చేసి, వారి నుంచి మాతృభూమిని లాక్కుంటూ మానవ విలువలకు, యుద్ధ నియమాలకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నదని విమర్శించారు. సాక్షాత్తు ఇజ్రాయిల్ మంత్రుల్లో ఒకరు, పాలస్తీనాలో పిల్లలు కూడా తమ శత్రువులే అంటున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో అర్థం చేసుకోవచ్చన్నారు. పాలస్తీనాకు సుదీర్ఘకాలం మద్దతుగా నిలబడిన భారతదేశంలో నేటి పాలకులు ఇజ్రాయిల్ దుర్మార్గ దాడిని అన్యాయంగా భావించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల గురించి అనేక నీతులు మాట్లాడే అమెరికా పాలస్తీనాలో మహిళలు, పిల్లల హక్కులతో సహా అన్ని రకాల హక్కుల హననం జరుగుతుంటే మౌనంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపెచ్చు గాజా మాకు కావాలని చేసిన ప్రకటన ఆ దేశానికి పెరిగిన సామ్రాజ్యవాద కాంక్షకు తార్కాణమని పాలస్తీనాలో 20 లక్షల మందిని చుట్టుముట్టి ఇష్టానుసారంగా చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాంబులు ఇంతటి ప్రమాదకర పరిస్థితిని ఎప్పుడు చూడలేదని తెలిపారు. యుద్ధ నేరాల కింద విచారణ జరపాలనీ, ఇండియా ఇజ్రాయిల్ ను వదిలి మునపటిలాగే పాలస్తీనాకు మద్దతుగా నిలబడాలనికోరారు. ఆయన అన్నారు. ఇజ్రాయిల్ కు తన ప్రజలను కాపాడుకునే సర్వాధికారాలు ఉన్నాయన్నారు. అయితే గాజా,వెస్ట్ బ్యాంక్ లను నుంచి పాలస్తీనియన్లను తరిమి ఆక్రమించుకోవాలనుకోవడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ఆస్పత్రులు, పాఠశాలలు, ఆవాస ప్రాంతాలపై దాడులు ఏ మాత్రం సమంజసం కాదని తెలిపారు. ఈ పరిస్థితి చక్కబడేలా ప్రపంచమంతా ఖండించాలనీ,ఆ దిశగా ప్రయత్నించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన కేంద్ర ప్రభుత్వానికి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, సిపిఎం నాయకులు దత్తు,సాయిలు, ప్రభాకర్,లక్ష్మణ్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయండి...

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు...**



**కరీంనగర్,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ బిజెపి నేతలు మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం సమర్పించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా రోడ్లు, వీధి వాహనాలు దీపాలు, తాగునీటి సౌకర్యలను కల్పించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలి వెళ్లే రహదారులపై దృష్టి సారించాలని, ఆ రహదారుల స్థితిగతులను తెలుసుకొని, ముఖ్యంగా గుంతల రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు ఈ సందర్భంగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు మంజుల - రమేష్, తాజా మాజీ కార్పొరేటర్లు వంగల శ్రీదేవి-పవన్ , కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్ , దురిశెట్టి అనుప్, బండ సుమా-రమణారెడ్డి, కొలిపాక అంజయ్య, రాపర్తి ప్రసాద్.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్.

● నూతన కార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని నెక్సా షోరూం లో నూతన గ్రాండ్ విటారా కార్ ను ప్రారంభించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు.కోహిర్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు నర్సింలు,ఝరసంఘం మండలం అధ్యక్షులు వెంకటేశం,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,కోహిర్ మాజి సర్పంచ్ కలీం,యువ నాయకులు ముర్తుజా,దీపక్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. **నిండు కుండల మారిన నారింజ ప్రాజెక్టును పర్శిలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు.** గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కారణంగా ఎగువ నుంచి వస్తున్న వరదలకు నిండు కుండల మారిన నారింజ ప్రాజెక్టు ను పరిశీలించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ప్రాజెక్టును సందర్శించి,నీటి ప్రవాహాన్ని, పూర్తి స్థాయి నీటి మట్టం గురించి అలాగే నీటి విడుదల గురించి ప్రాజెక్ట్ ఇంజనీర్ నీ అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు,అలాగే ప్రజలు ఈ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహియుద్దీన్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, యువ నాయకులు ముర్తుజా,దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో పతకాలు




**హనుమకొండ, ఆగస్టు12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 7, 8 తేదీలలో నిర్వహించిన ఆరవ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ మహిళ విభాగంలో పి. పూజ, ఓ. రమ, సీనియర్ పురుషుల విభాగంలో పి. రాము, జీవన్, ఎం. రాజు, ఎం. చరణ్ తేజ, ఇకార్తీక్, రాహుల్, పి. ప్రపుల్ల కుమార్, పథకాలు సాధించారు. వీరిని హనుమకొండ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి పి. రాము అభినందించారు.

## ఉస్మానియా కొత్త బిల్డింగ్ నిర్మాణం ఆపడం కుదరదు: ప్రభుత్వం...

● ఉస్మానియా కొత్త బిల్డింగ్ నిర్మాణం ఆపడం కుదరదు: ప్రభుత్వం...



**హైదరాబాద్,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉస్మానియా ఆస్పత్రి కొత్త బిల్డింగ్ నిర్మాణంపై హై కోర్టులో విచారణ జరిగింది. గోషామహల్ స్టేడియంలో హాస్పిటల్ నిర్మించొద్దని దాఖలైన పిటిషన్ పై HC విచారణ చేపట్టగా.. పిటిషనర్, ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆస్పత్రి కొత్త బిల్డింగ్ నిర్మాణం ఆపడం కుదరదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని AG హైకోర్టుకు తెలిపారు. స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ప్రభుత్వాన్ని HC ఆదేశించింది.

## అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలి

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్**



**చిట్యాల,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలు వేసే ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కించ పరుస్తూ.. దేశ ప్రతిష్టను దిగజా రిస్తున్నాడని బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంక టేష్ గౌడ్ మండి పడ్డారు. విలే కరుల సమా వేశంలో మాట్లా డుతూ. ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూనే.. భారత ప్రజల ను కాపాడడంలో 18 గంటల పాటు నిరంతరం శ్రమిస్తూ. .సైనికులకు మనోధైర్యాన్ని కల్పిస్తున్నారని అన్నారుకాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాదని గ్రహించిన రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టతపై భంగం కలిగేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ అబద్దాల ప్రచారాన్ని మానుకోకపోతే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలని తహసిల్దార్‌కు వినతిపత్రం

- ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శినల్లు సుధాకర్ రెడ్డి




**కురవి, ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దులు నిర్ణయించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు .సిపిఐ కొరవి మండల సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ విజయ కు ప్రభుత్వ భూములు కాపాడాలని వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములు ఎండోమెంట్ భూములు ఉన్నప్పటికీ వాటిని గుర్తించడంలో అధికారులు విఫలం కావడం తో అట్టి భూములు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం పొంచి ఉన్నందున వెంటనే సర్వే నిర్వహించి హద్దు రాళ్లను పాతి , సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు .హరిత హెటల్ ,ఎస్సీ హాస్టల్ భవనాలకు భూములను గుర్తించడంలో అధికారులు తాత్సర్యం చేయకుండా వెంటనే స్థలాలను గుర్తించి భవనాలు నిర్మాణాలు అయ్యేటట్టు ప్రతిపాదనలు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బస్వ శ్రీనివాస్, బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే, పది పరీక్షల నిర్వహణ...

- గురుదక్షిణ, ఇతర, సంఘాల నిరసనతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- గత సంవత్సరం వంద మార్కులకు పరీక్షల నిర్వహణ
- గురుదక్షిణ, ఇతర సంఘాల నిరసన
- పిల్లల ఒత్తిడి తగ్గించేందుకు, 20 మార్కుల ఇంటర్నల్
- 80 మార్కులకే, పది ఎక్స్టర్నల్ మార్కులు
- సంఘాల నిరసన వల్లే,
- 2025- 26 పది పరీక్షలు పాత పద్ధతిలోనే
- దిగివచ్చిన ప్రభుత్వం

**కరీంనగర్,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది పదో తరగతి పరీక్షలను అంతర్గత మార్కులు (ఇంటర్నల్ మార్క్స్) లేకుండా, మొత్తం 100 మార్కులకు నిర్వహించింది. ఈ నిర్ణయం విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతుందని గుర్తించిన గురుదక్షిణ అధ్యక్షులు నారామళ్ల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ, మరియు ఇతర ఉపాధ్యాయ సంఘాలు దీనిపై గట్టిగా నిరసన వ్యక్తం చేశాయి.గతంలో ఉన్న 20 మార్కుల ఇంటర్నల్ విధానాన్ని పునరుద్ధరించాలని, దీనివల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని వారు విద్యాధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఉపాధ్యాయ సంఘాల నిరసనలో ఉన్న వాస్తవాన్ని గ్రహించిన ప్రభుత్వం, ఉన్నతాధికారులతో చర్చించి, 2025-26 విద్యా సంవత్సరానికి పాత పద్ధతిలోనే 20 మార్కుల ఇంటర్నల్ తో పరీక్షలు నిర్వహించేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో 80 మార్కులకు మాత్రమే ఎక్స్టర్నల్ పరీక్షలు జరుగుతాయి.విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ సంఘాలు అభిప్రాయపడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం గడిచినా, విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల ఆత్మహత్యలు, గురుకులాల్లో నాసిరకం భోజనం వంటి సమస్యలు ఎదురవుతున్నప్పటికీ, ప్రభుత్వంలో చలనం లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఏదేమైనా, ఉపాధ్యాయుల



విన్నపాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం పట్ల గురుదక్షిణ వ్యవస్థాపక అధ్యక్షులు నారామళ్ల విజయ్ కుమార్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఊరట కలిగించే అంశమని ఆయన పేర్కొన్నారు.

# మహబూబాద్ ఆర్టీసీ డిపోని రాష్ట్రంలో మొదటి స్థానం నిలపాలి

- డిపో మేనేజర్ ఎం శివప్రసాద్




**మహబూబాద్, ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి కి టీజీఎస్ఆర్టిసి మహబూబాబాద్ డిపో నుండి తేదీ: 07- 08- 25 నుండి11- 8- 25 వరకు 5 రోజులలో మహబూబాబాద్ డిపో నుండి మొత్తం 47 ప్రత్యేక సర్వీసుల ద్వారా 167 ట్రిప్పులు నడిపి 234 కిలోమీటర్లు తిప్పి 1970030/రూపాయలు తీసుకువచ్చి 85.56 ఈపికేతో 139 ఓఆర్ తో రీజియన్ లో అత్యధికంగా ఆదాయం తీసుకొచ్చిన డిపోలలో మహబూబాబాద్ డిపో వచ్చినందుకు డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ మహబూబాబాద్ డిపో ఉద్యోగస్తుల ప్రయాణికులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ముమ్మందు కూడా ఇటువంటి రాకీ ఛాలెంజ్ లాంటి మరెన్నో ఛాలెంజ్లను మహబూబాబాద్ డిపో ఉద్యోగస్తులు సాధించి మహబూబాబాద్ డిపోని రీజియన్ లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని డిపో మేనేజర్ కోరారు.

# ఉద్యోగాలు ఇచ్చారు.. ఊపిరి ఆగే వరకు డబ్బులు ఇవ్వకున్నారు?.

- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బకాయిలు పడ్డ డబ్బులు వెంటనే చెల్లించండి అంటున్న విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగులు
- బాకీ ఉన్న డబ్బులే చెల్లించండి,
- తోరూర్ డిపో డిఎం పద్మావతికి డిమాండ్ల వినతి పత్రం అందజేసిన పదవి విరమణ ఆర్టీసీ ఉద్యోగులు.

**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగం కోసం నోటిఫికేషన్ వేశారు. ఉద్యోగం చేయ ండి అంటూ పత్రాలను చేతికి అందించారు. ఉద్యోగ కాలం అయిపోయేంతవరకు పని చేయించుకున్నారు?. రావలసిన డబ్బులు ఇవ్వకుండా చేతులెత్తేశారు?. ఇది తెలంగాణ ప్రభుత్వం తీరు?. కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను డిపోకి పరిమితం చేస్తూ మూలన పడేస్తారు. మన ప్రభుత్వం అధికారులు కూడా టీజిఎస్ఆర్టిసి లో ఉద్యోగం చేసిన ఉద్యోగులందరినీ పదవి విరమణ అయిన అనంతరం వారికి చెల్లించాల్సిన డబ్బులు మాత్రం ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారు అని ఆర్టీసీలో పదవి విరమణ పొందిన ఉద్యోగులు






అధికారుల తీరుపై మండిపడుతు న్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం లోని టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో ఎదురుగా ప్రకార్డులు పట్టుకొని ధర్నాకు దిగారు పదవి విరమణ పొందిన ఉద్యోగులు. అసలే వృద్ధులు,అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఎందరో, కాలం చెల్లిపోయిన బస్సులా కాలం చేసినవారు మరికొందరు. 2017 నుండి మాకు రావలసిన బకాయిలనే ఇవ్వండి అని కోరుతూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నప్పటికీ కూడా వారిలో ఎలాంటి మార్పు లేక వీరి చేతికి డబ్బులు రాక, ఆసుపత్రి పాలైన వారు కోల్పోలేక, ప్రభుత్వాన్ని పూర్తిగా నిలదీయ లేక, నిస్సహాయులుగా డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. వారికి రావలసిన డబ్బులు చేతికి అందేంతవరకు ధర్నాలు చేస్తూనే ఉంటామని టీజి ఎస్ ఆర్టీసీ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పేర్కొన్నారు. ఇప్పటికైనా మా అవస్థలు గమనించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. తొర్రూరు బస్సు డిపో ముందు డి ఎం పద్మావతికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. మా పరిస్థితులను చూసి ప్రభుత్వ అధికారులకు విన్నవించాలని కోరారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయండి...

- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు...



**కరీంనగర్,ఆగస్టు12(పీసీడబ్ల్యూ న్యూస్):** రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ బిజెపి నేతలు మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం సమర్పించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా రోడ్లు, వీధి వాహనాలు దీపాలు, తాగునీటి సౌకర్యలను కల్పించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలి వెళ్లే రహదారులపై దృష్టి సారించాలని, ఆ రహదారుల స్థితిగతులను తెలుసుకొని, ముఖ్యంగా గుంతల రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చుడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు ఈ సందర్భంగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు మంజుల - రమేష్, తాజా మాజీ కార్పొరేటర్లు వంగల శ్రీదేవి-పవన్, కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, దురిశెట్టి అనుప్, బండ సుమా-రమణారెడ్డి, కొలిపాక అంజయ్య,రాపర్తి ప్రసాద్.



# ఆదివాసీల హక్కులను హరిస్తే చట్టరీత్యా నేరం.

- ఆదివాసీ విద్యార్థిని విద్యార్థులు లక్ష్య సాధనతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి: ఎం. హేమలత
- జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్.






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసీల పరిరక్షణ చట్టాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించుటకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ గిరిజన గురుకుల కళాశాల లో న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ విచ్చేసి మాట్లాడుతూ అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు గిరిజన చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు, ఆదివాసీల హక్కులను అరిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు, ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాన్ని జీవనశైలిని పరిరక్షించుకుంటూ నేటి సమాజంలో అన్ని రంగాలలో ముందడుగులో ఉండడం కోసం భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను సంపూర్ణంగా పొందుతూ ఆదివాసీల పురోగతికి కంకణబద్ధులు కావాలన్నారు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు, మనిషి సాధించలేనిది ఏమీ లేదని అంకితభావంతో పట్టుదలతో శ్రమిస్తే అనేక విజయాలు సాధించి, సమాజంలో గొప్ప స్ఫూర్తిని ఇవ్వగలం అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారి జీవన



స్థితిగతులకు అవరోధం కల్పించిన, ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారు అన్నారు, గ్రామీణ ప్రాంత నిరుపేద పేద వర్గానికి చెందిన ప్రజలు చట్టపరమైన న్యాయ సహాయం అవసరం ఉన్నచో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్ ను ఆశ్రయించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిక్షమయ్య, వైస్ ప్రిన్సిపల్ బాలాజీ, న్యాయవాదులు రాజు నాయక్, సాయికుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్య విన్నారు, కళ్లారా చూశారు, సాయంత్రానికల్లా పని పూర్తి చేశారు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వాహనదారులు అభినందనలు తెలిపారు.**

**సమస్య ఎక్కడ అనేది కాదు- పరిష్కరించడమే మా లక్ష్యం అంటున్న ఎమ్మెల్యే.**








తొర్రూరు ప్రతినిధి, సమస్య అక్కడా అని చెప్పడం కాదు, ప్రత్యక్షంగా చూయించండి పరిష్కార మార్గం మేం చేసి చూపిస్తాం అంటున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. మహబూబాబాద్ జిల్లా తొర్రురు పట్టణంలోని పాలకేంద్రం వద్ద రోడ్డు గుంతలు పడి, రోజూ వందలాది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. వర్షాకాలం కారణంగా గుంతలు మరింత లోతుగా మారి, రెండు చక్రాల వాహనాలు, ఆటోలు, కార్లకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను స్థానికులు, పార్టీ కార్యకర్తలు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి మంగళవారం తీసుకువెళ్లారు.. మంగళవారం ఉదయం విన్నారు మధ్యాహ్నం ఎమ్మెల్యే స్వయంగా ఆ ప్రదేశానికి వచ్చి రోడ్డు పరిస్థితిని మధ్యాహ్నం పరిశీలించారు. తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది వెంటనే మరమ్మత్తు పనులు ప్రారంభించి సాయంత్రానికి పూర్తి చేశారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి లో ఉన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా ఎమ్మెల్యే వెంట ఉన్నారు. వారు స్థానికులతో మాట్లాడి సమస్యలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చురుకైన స్పందనపై కృతజ్ఞతలు తెలిపారు. మా సమస్యను అంత తక్కువ సమయంలో పరిష్కరించటం మాకు చాలా ఆనందం కలిగిందని పాలకేంద్రం పరిసర ప్రాంత వ్యాపార సంస్థలే కాకుండా వాహనదారులు కూడా సాధారణంగా ఇలాంటి పనులు వాయిదా పడతాయి, కానీ ఈసారి మాత్రం రికార్డు సమయంలో పూర్తయ్యాయి అని పలువురు వాహనదారులు అభిప్రాయపడ్డారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చూపిన ఈ తక్షణ స్పందనకు పట్టణంలోని ప్రతి వర్గం నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి..

# ప్రజలందరు అప్రమత్తం వుండాలి: వరంగల్ సీపీ





**హన్మకొండ ఆగస్టు 12(పిసిడబ్ల్యు న్యూస్):** రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించారు. కావున వరంగల్ కమిషనర్ పరిధి లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని అలాగే శిదిలావస్థలో వున్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి, వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని, వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని వాహన దారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సి వుంటుందని, అలాగే భారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని, విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు.

# నందిగామ, భానూర్,క్యాసారం గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలి

**● ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు త్వరితగతిన భూమి కేటాయింపులు చేయండి ● పాశమైలారం పరిధిలో కుంటలను కబ్జాల నుండి కాపాడండి ● జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల పరిధిలోని భానూరు,నందిగామ,క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మంగళవారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు.ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం,జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు వీటి పరిధిలోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో పటాన్చెరు మండల పరిషత్ పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలలో భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలిపోయాయని తెలిపారు.మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్ళాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి, మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. గతంలో కోరిన విధంగా నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో త్వరితగతిన భూమి కేటాయింపులు చేయాలని మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన తరగతులు పటాన్చెరువు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో ప్రారంభమయ్యాయని కలెక్టర్ దృష్టికి



తీసుకెళ్లారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల కొత్త కుంట,పాపాయిగూడ కుంట,గొల్లవానికుంట,ఉబ్బని కుంట, వడ్లవానికుంట,ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై ఇప్పటికే హైడ్రా కమిషనర్ తో పాటు,నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారులకు సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల అక్రమలపై వెంటనే విచారణ చేపడతామని హామీ ఇచ్చారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని యువత స్ఫూర్తిగ తీసుకోవాలి

**● యువత సమాజ సేవలో కంకణ బదులు కావాలి ● డా. కూన వేణు గోపాల్ రాష్ట్ర అధ్యక్షులు యువజన సంఘాల సమితి తెలంగాణ రాష్ట్రం.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు డా.కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 12 ,అంతర్జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటారు అని ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కలిగించేందుకు అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ప్రకటించింది, మొదటి అంతర్జాతీయ యువజన దినోత్సవం 2000 ఆగస్టు 12 లో జరిగింది, ఈ దినోత్సవమును జరుపుకోవడం వలన యువతీ యువకులు సమాజం పట్ల సేవాభావంతో



అంకితభావంతో సమాజ శ్రేయస్సు కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ హితమును కోరి మార్పును సాధించుటకు స్వామి వివేకానంద లాంటి యువజన స్ఫూర్తి ప్రదాత ఆశయాలు కనుగుణంగా నాటి నుండి నేటి వరకు అనేక సామాజిక కార్యక్రమాలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశంలోనే యువతి యువకుల తోటే మార్పు విజయం సాధించుటకు యువజన సంఘాలు యువతి యువకులే స్ఫూర్తి అన్నారు, సాంస్కృతిక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి యువతీ యువకులు చైతన్యమై చట్టపరమైనటువంటి అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయవిజ్ఞానాన్ని అందించి తద్వారా సంపూర్ణ న్యాయాన్ని పొందడం కోసం యువజన సంఘాలు యువజన వారోత్సవాలు సేవా కార్యక్రమాలు స్ఫూర్తి అన్నారు, యువజన దినోత్సవం సందర్భంగా నేడు యువతి యువకులను ఐక్యం చేసి సమాజ హితం కోసం కంకణబద్ధులై భారత సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా ఉండే విధంగా యువతను చైతన్యపరిచి గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టేందుకు ప్రణాళిక సంసిద్ధం చేస్తున్నామన్నారు, త్వరలోనే రాష్ట్ర నలుమూలల తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి పేరు మారుమోగే విధంగా చైతన్య కార్యక్రమాలతో సామాజిక సాంస్కృతి కార్యక్రమాలతో యువతను ఐక్యం చేసి గొప్ప మార్పుకు సంకల్పం కల్పించి నడుం బిగించి యువతను సమాజంలో స్ఫూర్తిప్రదంగా చరిత్ర సృష్టించే విధంగా యువజన సంఘాల సమితి ద్వారా నిర్ణయాలు తీసుకోబోతున్నామని యువకులు సమాజ సేవ చేయాలన్న సంకల్పం కలవారు యువజన సంఘాల్లో పని చేయుటకు ముందుకు రావాలన్నారు, ఈ సందర్భంగాయువతి యువకులకు అంతర్జాతీయ ధినోత్సవ శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘాల నాయకులు మెట్టు శ్రీధర్,డా.ఏర్పుల శ్రీనివాస్, తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన

**● అన్ని సంఘాలతో కలిసి నడిస్తేనే న్యాయం ● మన డిమాండ్ల సాధనకు రాజకీయ జెఎసి ● మేధావులు,మన సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ● స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం ● ముదిరాజ్ ల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది ● బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చేలా ముఖ్యమంత్రి రేవంత్ ను ఒప్పిద్దాం: నీలం మధు ముదిరాజ్ ● టీఎంపీఎస్ ఆవిర్భావ సభ గ్రాండ్ సక్సెస్ ● రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన ముదిరాజులు ● టీఎంపీఎస్ లోగో ఆవిష్కరించిన నీలం ● ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు ● 25 మంది PHD స్కాలర్స్‌కి ఘన సత్కారం**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్యతతో ముందుకు సాగితేనే మన జాతి హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ మేడ్చల్ పరిధిలోని కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి టీఎంపీఎస్ ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముదిరాజ్ హక్కుల కోసం పోరాడిన మహానేత స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముదిరాజ్ సమాజానికి చెందిన Phd పూర్తి చేసిన 25 మంది స్కాలర్స్ ను సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా టిఎంపిఎస్ ను ఏర్పాటును తను స్వాగతిస్తున్నానని ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. మన ముదిరాజ్ జాతి మనుగడ కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఉద్యమించేలా టీఎంపీఎస్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంతో ముందుకు సాగితేనే మన హక్కులని సాధించుకోవచ్చన్నారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను ఛేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక



సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మన జాతి మేధావులతో పాటు అన్ని సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుదామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మన ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీల ఎలోకి మార్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణను పాలించిన గత ముఖ్యమంత్రి ఎన్నడు మన ముదిరాజుల అభ్యున్నతి కోసం మన హక్కుల కోసం ఏనాడు మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులలో 50 ఏళ్లు దాటిన వారికి ఇస్తున్న పెన్షన్ మాదిరిగానే మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం,వివిధ జిల్లాల మత్స్యశాఖ అధ్యక్షులు,రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది ముదిరాజులు, తదితరులు పాల్గొన్నారు.





## కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి

సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, దిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు.


# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు– తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్–టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు– తెలిసింది.




## సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



## రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ –టైటిల్‌తో పాటు– ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమిందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు– తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్–టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చుట్టు– చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– చిత్రబృందం ప్రకటించింది.



## అనుపమ హాట్ కామెంట్స్.. టార్గెట్ ఎవరు..?



అందాల భామ అనుపమ పరమేశ్వరన్ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా కూడా ఎందుకో ఇంకా వెనకపడే ఉంది. బహుశా ఆమె వ్యక్తపరిచే అభిప్రాయాల వల్ల ఆమెకు అవకాశాలు రావట్లేదా అన్న డౌట్ వస్తుంది. ఎందుకంటే లేటెస్ట్ గా పరదా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూ లో అనుపమ సినిమాకు తాను 7 గంటలకు వస్తే రెండున్నర గంటల తర్వాత అంటే 9:30 గంటలకు షాట్ రెడీ అంటారు. అలా రెండున్నర గంటల టైం ఎందుకు వేస్ట్ అని తను అడిగితే మాత్రం ఈ అమ్మాయికి యాటిట్యూడ్ ఎక్కువ అనేస్తారు. హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే.. నేను కూడా సినిమా గురించే ఆలోచిస్తాను కదా.. ఈ రెండున్నర గంటల టైం లో సినిమాకు సంబందించిన థింగ్స్ ఎన్నో చేయొచ్చు. కో యాక్టర్ కోసం అన్ని గంటల టైం ఎందుకు వెయిట్ చేయాలి. ఇదే హీరోయిన్ కాకుండా వేరే వాళ్లు చేస్తే ఇలానే రియాక్ట్ అవుతారా వాళ్ల వెనకాలే కదా మాట్లాడేది. మరి హీరోయిన్స్ తో ఎందుకు వెంటనే ఆన్సర్ ఇస్తారంటూ అంటుంది అనుపమ పరమేశ్వరన్. తాను చేసిన కొన్ని సినిమాల షూటింగ్స్ లో తన అనుభవాలను చెబుతూ ఇలా రెండున్నర గంటలు హీరోయిన్ సెట్ లో వెయిట్ చేయాలంటూ చెప్పుకొచ్చింది. అనుపమ పరమేశ్వరన్ ఇలా అడగడంలో తప్పులేదు కానీ సినిమా అంతే సమిష్టి కృషి. ఒకరిద్దరు కాస్త టైం అడ్జెస్ట్ చేసుకోక తప్పదు. ప్రతిసారి అలా జరిగితే కష్టమే కానీ ఏదో ఒకరోజు అలా రెండు మూడు గంటలు అనుకోకుండా వెయిట్ చేయాల్సి రావడం సినిమా షూటింగ్స్ లో కామనే. అనుపమ చెప్పిన ఈ పాయింట్ బహుశా అందరి హీరోయిన్స్ సపోర్ట్ చేసే ఛాన్స్ ఉంటుంది. కానీ ఎవరు కావాలని హీరోయిన్ ని ఇబ్బంది పెట్టాలని ఉండదు. ఐతే ఎవరైతే అలా చేస్తున్నారో వాళ్ల గురించి కచ్చితంగా హీరోయిన్స్ ఇలా ఇన్ డైరెక్ట్ గా కాకుండా డైరెక్ట్ ఎటాక్ కి సిద్ధమయ్యే రోజు కూడా వస్తుంది. ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో.. ఇక అనుపమ పరమేశ్వరన్ సినిమాల విషయానికి వస్తే ప్రెజంట్ పరదాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అనుపమ. ఈ సినిమా మీద అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటించారు. అనుపమ లీడ్ రోల్ లో నటించిన సినిమా అవ్వడం వల్ల ఈ సినిమా బాధ్యత అంతా తన మీద వేసుకుంది అమ్మడు. సినిమాకు ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టగా ఆగష్టు 22న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది.

## సింగపూర్‌లో రజనీ మేనియా

### కూలీ సినిమా కోసం సెలవు ప్రకటించిన ఓ సంస్థ




తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతడి సినిమా వస్తుందంటే చాలు వరల్డ్ వైడ్‌గా ఉన్న అతడి అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. అయితే ఆయన నటించిన తాజా చిత్రం 'కూలీ' విడుదల సందర్భంగా సింగపూర్‌లోని ఓ కంపెనీ తమ ఉద్యోగులకు పెయిడ్ హాలిడే ప్రకటించడం ప్రస్తుతం వైరల్‌గా మారింది. కూలీ సినిమా ఆగష్టు 14న విడుదలవుతున్న సందర్భంగా.. సింగపూర్‌లోని ఫార్మర్స్ కన్‌స్ట్రక్షన్స్ పీటీఈ లిమిటెడ్ అనే సంస్థ తమ తమిళ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసింది. అంతేగాకుండా.. సినిమా మొదటి రోజు ఫస్ట్ షో టికెట్లతో పాటు–, ఆహారం, పానీయాల ఖర్చుల కోసం 30 సింగపూర్ డాలర్లను కూడా అందిస్తామని ప్రకటించింది. ఉద్యోగుల సంక్షేమం, ఒత్తిడి నిర్వహణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు– ఆ సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, భారతదేశంలోని రజనీ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర వంటి దిగ్గజ నటు–లు కీలక పాత్రలు పోషిస్తుండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

------------